# శశి హృదయం




"నాటికి మూడు దినాలుగా తనకు ఆతిథ్యాన్నిస్తూందా మెరీనా బీచ్. ముఖం తప్పించి విషయం చెప్పకుండా రోజులను ఎన్నాళ్ళు దొర్లించగలడు? తను విద్యోవిధంగా కాలం గడపగలిగినప్పటికీ ఇంట్లో గడిచేదెలాగ? అయినా జరిగిన సంగతి ఇంకా ఇంట్లో తెలియకుండా ఉంటుందా? తెలిసి తల్లి సొమ్మసిల్లి పడిపోయిందేమో? భార్య తనను ఆడిపోసుకుంటుందేమో? ముందు ముందు పదిమందిలోనూ తనూ ఒక మగవాడిననే తలెత్తుకుని తిరిగేదెలాగ? జీవితం దుర్భరమనుకుంటూనే బ్రతికేవాళ్ళెంతమంది లేరు? అయినా తను మొదటినుండీ అలాంటివాడు కాదుగా. నాటికి రెండురోజులముందు వరకూ తనసంసారం మూడు పువ్వులూ ఆరు కాయలూగా వుందంటే ఇప్పుడు ఆ విషయం ఎవరికో చెప్పాలి? పెళ్ళినాడు తనకు ఎంతోమంది ఎన్నో కానుకలిచ్చేరు. ఇప్పుడు వీధుల్లో బికారిగా తను తిరిగితే సానుభూతైనా చూపెడతారా? ఎందుకు చూపెట్టరూ? అయ్యో పాపం! అని అంటారుగా. అంతే. అంతకంటే ఎక్కువైతే డబ్బు అప్పడుగుతానేమోనని తప్పించుకు తిరగడానికి ప్రయత్నిస్తారు. ఇదంతా తన భార్య అదృష్టమేమో. ఆమె ఏం జేస్తుంది? దీనికంతకూ తన తెలివితక్కువతనమే కారణం. భార్యను ఇంతవరకు తనేమీ చెప్పలేదు. తల్లిని భార్యను, ఈ దుర్వార్త చెప్పి దుఃఖింప చేసేకంటే ఈ సముద్రపు హోరులో కలిసిపోతే! తనమీద ఆధారపడుతున్నవాళ్ళు కాబట్టి భార్య, తల్లి కొద్దిరోజులు ఏడుస్తారు. తరువాత కొన్నాళ్ళకు వాళ్ళే ఊరుకుంటారు. అభిమానంగల వాడికి మనుగడ దుర్భరమైతే బ్రతకాలని ప్రాకులాడేకంటే చస్తేనే మేలు! ఇప్పుడు చావర్నుకుంటే ఏం లాభం? అప్పుడు తన భార్యనంత కచ్చితం చెయ్యకపోతే ఇప్పుడు తనింత పరితపించవలసిన అవసరం లేకపోవును తనూ తొందరపడి వుండక

శ్రావణి

పోవును—ఏది కొంచం ఆలోచించుకునే అవకాశాన్నైనా ఇచ్చిందా తనతొటబ్బందం. తను తిరిగి వాళ్ళకేదైనా సమాధానం చెప్పగలిగితే, తనను గెలిచే ధోరణిలో వాళ్ళు నవ్వుతుంటే తను సహించలేకపోయేవాడు. వాళ్ళంతా మొదటినుండీ తనకెంతో కావలసిన వాళ్ళలాగే సలహాలిచ్చేరు. ఇంతకూ అందరిమాటలను కొడగట్టుకొని తను ఈ విధంగా నిర్వాకం చెయ్యకపోతే తన బుద్ధేమయినది! సంఘంతోపాటు తనూ పోవలసినవాడే. కాని కొంచం ఆలోచించి, అప్పటివాళ్ళ సలహాను పెడచెవిని పెట్టినట్లయితే తనీనాడు బెంబేలు కావక్కరలేదుగా" మూడునెలలకు ముందు ఎంతో ఆనందంగా గడిచే జీవితాన్ని ఒక్కసారి మననం చేసుకుంటే అతనిలోని దుఃఖం పొంగి పొరలుతోంది.

* * *

పాండురంగారావు ఆశించినట్లుగానే అతనికి తగువున్న భార్య దొరకనే దొరికింది. అంతటితోపాటు తృప్తిపడనీయకుండా శశి తనతోపాటు నెలకు నూటఇరవై రూపాయలొచ్చే ఉద్యోగాన్ని తెచ్చుకుంది. ఉదయం ఆఫీసుకు వేళ అయే వరకూ వంటపనిలో అత్తగారికి సహాయపడడానికి ప్రయత్నించేది శశి. కాని ముద్దుల కోడలి చేతులు మొద్దుబారి పోతాయేమోనని శారదాదేవి తనే స్వయంగా పని అంతా చేసుకునేది.

తొమ్మిది గంటలకల్లా భోజనాలు ముగించుకొని తమలపాకులు వేసుకొని ఎరుపెక్కిన పెదవులు చూచుకు మురిసిపోతూ నవ్వుకుంటూ భార్యాభర్తలిద్దరూ శారదాంబకు "టాటా" చెప్పి బస్సులకు బయలుదేరేవారు. అయితే ఆఫీసులు వేరువేరు కావడంమూలంగా బస్సుస్టాపుదగ్గర విడిపోక తప్పేది కాదు. సాయంకాలం ఐదుగంటలకల్లా పనిముగించుకొని శశి పాండుఆఫీసుకు వచ్చేది. అక్కడనుంచి ఇద్దరూ కలిసి ఏ బీచికో సినిమాకో వెళ్ళి ఆఫీసు కబుర్లు చెప్పుకుంటూ కేరింతాలు

## శశి హృదయం

...గడుతూ ఇంటికి చేరుకొనేవారు.

ఆరోజు లంచ్ టైమ్‌లో పాండు ఆఫీసు దగ్గర నిలబడి సిగరెట్ కాలుస్తున్నాడు. ప్రక్క ఆఫీసులో పనిచేసే స్నేహితుడు వెంకట్రావు అదే సమయానికి అక్కడకు వచ్చి నిలబడ్డాడు. స్నేహితులిద్దరూ కాసేపు ఆఫీసు విషయాలు మాట్లాడుకున్నారు. వెంకట్రావు అంతటితో పాండును వదిలిపెట్టలేదు. "పాండూ నేను ఇలా అంటున్నానని నువ్వు మరోలా అనుకోనంటే చెబుతాను." వెంకట్రావు సంకోచించేడు.

"ఏమిటది? అయినా నువ్వు చెప్పే విషయం గురించి నే నేమనుకుంటాను?" పాండు నవ్వుతూ అన్నాడు.

"ఆఁ... ఏమీ లేదు... నీ భార్య ఉద్యోగం చేస్తేనే గాని నీకు గడవదా అని...?"

"అదేమిటోయ్ అలా అడుగుతున్నావ్!" ఆశ్చర్యంగా చూసేడు పాండు.

"కాదు. నువ్వు సంపాదించే రెండు వందలూ మీ సంసారానికి సరిపోతాయిగదా. ఇంకా ఎందుకు ఆ అమ్మాయిని ఆఫీసులమ్మట త్రిప్పడం."

"సరిపోదాని కేక్కడరా! వచ్చే డబ్బు కాదని ఎవరనగలరూ, అయినా దానికీ సరదాగా ఉంది. ఎప్పుడు మానెయ్యాలనుంటే అప్పుడే మానేస్తుంది" పాండు చాల తేలికగా చర్చను ముగించేడు.

ఆ సంభాషణను ఇంక పొడిగిస్తే బాగుండదని 'సరే నీ ఇష్టం' అంటూ వెంకట్రావు ఆఫీసుకు వెళ్లిపోయేడు.

ఇంటిదగ్గర రాత్రి భోజనాలదగ్గర పాండు ఈ ప్రస్తావన తీసుకొచ్చేడు తనకు ఉద్యోగం చెయ్యడం ఏమీ కష్టంగా లేదని కాలము సరదాగా గడచిపోతూందని శశి తక్షణ సమాధానం చెప్పింది. 'ఇంటిదగ్గర కూచుని ఏం చేయాలి? ఫరవాలేదు. దాన్ని ఉద్యోగం చెయ్యనియ్యి" అన్నారు శారదాంబగారు.

"ఈ వయస్సులో మీ అమ్మగారి చేత చాకిరీ చేయించడము, మీ ఆవిడను ఉద్యోగానికి పంపడము ఏమంత మంచిదికాదు. కోడలువస్తుంది. విశ్రాంతి ఇస్తుంది. అని అబ్బురపడే మా రోటి పెద్దవాళ్లను ఈ పాటికి సుఖపెట్టాలి. మీ అమ్మగారింటిగానే కొత్త వంటపని నేర్చుకుంటె తరువాత పిల్లాపీచు కలిగినా సంసారం తనంతట తను దిద్దుకోగలుగుతుంది. అటూ పక్కింటి వోగమ్మగారు మర్నాడు ఉదయం కాఫీ పొడి అప్పు ఇచ్చి అదను చూచుకొని ఇచ్చిన సలహా పాండుకు మంచిదిగానే తోచింది.

ఆరోజు పాండు ఆఫీసుపనిమీద బ్యాంకుకు వెడుతున్నాడు. దారిలో శర్మ ఎదురయ్యాడు ఇద్దరు చిన్ననాటి స్నేహితులు కావడం. మూలంగా కలసి కాఫీహోటలుకు బయలుదేరేరు.

"ఒరే పాండూ ఇంక మీ ఆవిడను ఉద్యోగము మాన్పించి కొత్త నాలుగోడల మధ్య తోటి ఆడవాళ్లతో పాటు సంసారం దిద్దుకుంటూ ఉండమని చెబితే మంచిదేమోరా! నీకు నాకూ ఉండే ప్రాణస్నేహాన్ని పురస్కరించుకొని ఇంత మనస్సు విడిచి చెప్పగలుగు


# ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతి గాంచిన దేవి పిల్సు వాడండి
ఇండియాలోను విదేశాలలోను ఈమందువాడినవారు
అయాచితంగా అనేకయోగ్యతాపత్రములనుపంపియున్నారు

**దేవిపిల్సు** ముఖ్యముగా
ఆలస్యమైన, క్రమంగాకాకపోయినా బాధతోకూడిన లేక ఆగిపోయి, నబహిష్టు మరియు అమెనోరియా, డిస్మెనోరియా, ల్యుకోరియా మొదలైన అన్నిటికి దేవి పిల్సు బాగుగ గుణమిచ్చును

ప్రతిచోట దొరుకును

1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను అమోఘముగాను పనిచేయును
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు
3 విశేషానుభవసిద్ధమైన అపూర్వ ఔషధము.

పూర్తికోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు వెల రూ. 11/-
సగంకోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రూ. 6-8-0
తపాలు అదనం




GRAMS: "ORCAS" (ESTD. 1946) PHONE. 55357.
**SEENU & CO.**, 28, THANDAVARAYA GRAMANI ST., MADRAS-21.
BRANCH: SINGAPORE-8. (CEYLON) AGENTS:- N.C.M. STORES, 82, MAIN STREET, COLOMBO-11.
(ADVT. PERMITTED UNDER G.O.MS.NO.1121, HEALTH)....

ఉన్నాను" శర్మ సీరియస్ గా నే అన్నాడు. పాండు రెండు నిమిషాలు మాట్లాడ లేకపోయాడు.

"ఏది ఏమైనా శర్మా నీ అభిప్రాయము మంచిదిగా కనిపిస్తూంది. కాని ఇప్పుడంత అవ్యవసరంగా, చేసే ఉద్యోగం మానిపించడం ఎందుకు? మేమున్న దానికి వేసినోళ్ళకు చన్నీళ్ళన్నట్లు ఏదో సంపాదిస్తూంది కదా అంగచేత అది ఉద్యోగం చెయ్యడం మనకు కొంచెం అవమానంగా ఉంది.' పాండు చాలా నిశ్చింతగా అన్నాడు

"అట్లా కాదు పాండూ నీ దగ్గర పనిచేయింగా మొంగుతి? మీ ఆఫీసులో పాటి పిటీ బస్సులో ఎక్కుతాడు ఒకతను ప్రతిరోజూ ఏదో మాట్లాడుతూ ఉంటాడు. బస్సు దిగేక కూడా ఇద్దరూ కలసి నవ్వుకుంటూ, మాట్లాడుకుంటూ ఆఫీసుకు వెళతారు. ఆపైన నలుగురు మగవాళ్ళ మధ్య ఎరమరిక లేకుండా మెలగడం ప్రారంభించిందంటే అనేక గర్వ్యదులు పుడతాయి. ఆపైన తరువాత చెడతది. మగవాడు తిరగలేడు. అను సామెత ఉట్టినే రాలేదు అసలు చెప్పవలసిన సే ఉద్యోగం చేసే ఆడవానిని పూర్వం వలెనే వారు "శర్మ ఎంతో అనుభవంతో చెబుతున్నట్లు అని భావించింది.

నీవు చెప్పినదంతా మంచిదే. కానీ కాలంలో నే వింతవరకు ఏ దోషాన్ని చూ లేదు. ఆమెతో మాట్లాడేవాళ్ళ తోటి గుమస్తా కావచ్చు అంతలో తప్పేముంది" పాండు విదానించి సమాధానం చెప్పేడు!

"ఎంత స్నేహితులయినా మగవాళ్ళ అంతలా కలసి తిరగరు. ఆడైనా మగైనా అంటూ ఉంటుంది కదా. ఇంతా నీ మంచి కే. మీ చెబుతున్నాను కాని మీ సంసారం విషయంలో కలుగచేసుకోవాలని కాదు."

"అవును నిజమేలే......" అంతటితో తన మాటలను పూర్తిచేసి కాలోటా నుంచి బయటకు నడిచేను పాండు!

"అదికాదురా పాండూ......నీవు ఆలోచించు నేనిలా చెబుతున్నానని నువ్వు మరోలా అనుకోవని చెప్పేను అంటూ శర్మ నిష్క్రమించేడు.

* * *

అవును. ఎంత స్నేహితుడైనా ప్రతిదినము కలిసి కొంతలు కొట్టడం అసభ్యమే. అందులో పెళ్లి అయిన తరువాత కూడ వరాయి మగవాడితో అంతచనువుగా ఉండే అవకాశం ప్రతిదినము కలిగించే అవకాశం లేకపోలేదు. తను తనభార్యపై సంపూర్ణ విశ్వాసం ఉంచినప్పటికీ. కాని దానితోపాటు సమాజానికంతటికీ ఆ విశ్వాసాన్ని ఎక్కడ నుంచి తెప్పించగలడు. దాని నాళ్ళని కాదని తను నిశ్చలంగా తిరుగ గలడా!"

మనిషి కొకవిధంగా చెప్పిన మాటలవల్ల

> తండ్రి: ఒరేయ్, 'వెధవ' అని ఎన్నిసార్లనిపించుకొంటావురా? సిగ్గులేదూ?
>
> కొడుకు: సిగ్గెందుకు నాన్నా! మీరు నన్ను ఎన్నిసార్లు దీవిస్తే నాకు అంత మంచిది.

అతని మనస్సు చెదిరిపోయింది. అయినా కొంచెం సర్దుకోవడానికి ప్రయత్నించేడు. ఇంటికి వెళుతూ కూడా సీతా ఎవరితోనూ మాట్లాడలేక పోయేడు. భోజనాల అనంతరం శాంత తమలపాకుల పళ్ళెంతో పడకగదిలో చేరింది. పాండు ఎదురుగా నున్న గోడపై దృష్టి సారించి కుడిచేతి వేలు పెదవులపై ఆన్చి చాల దీర్ఘంగా ఆలోచిస్తూన్నాడు. శాంత గదిలో ప్రవేశించిన శబ్దం కూడ అతని ఆలోచనను అంతరాయం కలిగించలేదు.

"అయ్యగారి దీర్ఘాలోచన ఎందుకంటో...శాంత నవ్వుతూ మంచం ప్రక్కనున్న కుర్చీలో కూర్చుంది. పాండు మాట్లాడలేదు.

"అయ్యో! మాటలు కూడ వినిపించడం లేదా?" అతని చేతిని ఊపింది.

"ఉండు శాంతా నా మనస్సు బాగులేదు."

"ఆ...ఏమైనట్టుంది మనస్సు పాడుచేసుకోవడం దేనికండీ...నాతో విషయం చెప్పకూడదూ" శాంత లాలనగా అంది.

"ఎందుకు కారణం నువ్వే గా..." పాండు విసుగ్గా అన్నాడు.

"మీ మనస్సు పాడుచేసే అంత తప్పు పని నేనేం చేసేనండీ?" ఆశ్చర్యంగా అడిగింది శాంత.

"అవును శాంతా...60 సంవత్సరాలు నిండిన మా అమ్మ ఇంకా ఇంటిచాకిరీతో కొట్టుకొంటుంది ఏమి బాగులేదు. నువ్వు బాగానే ఉన్నావు. నలుగురూ నవ్వుతున్నారు. ఉద్యోగం చేయకపోతే నీకు గడవదా అని" అన్నాడు పాండు మంచం పైనించి. విషయం అంత సరళంగా చెప్పడం అతనికి మనస్కరించలేదు.

"దానికేముందండీ ఉద్యోగం మానెయ్యమని మీరు చెప్పండి. అలాగే మానేస్తాను మీ ఇష్టమే. కాని రెండు సంవత్సరాల పాటైనా నర్సింపుడు కూడబెట్టుకుంటే ముందుముందు ఉపయోగపడుతుంది... అంతేగాని అత్తగారిచేత చేయించుకోవాలని కాదు."

"అదిసరే, లోకం ఏమనుకుంటుందో కూడా మనం ఆలోచించాలిగా"

"అలాగే మానేస్తాను...అత్తగారితో కూడా చెప్పండి మరి..."

"ఏమిటమ్మా శాంత అత్తగారితో చెప్పండంటున్నావు" శారదాంబగారు అడిగేరు.

"అదికాదమ్మా నిన్ను ఇంకా కష్టపెట్టటం బాగులేదమ్మా అందుచేత శాంతని ఉద్యోగం మానిపించేద్దామని..." పాండు తల్లితో అన్నాడు.

"ఏడిసినట్టుగానే ఉంది వచ్చే వాళ్ళు రాళ్ళు వద్దనుకుంటార్రా! ఇప్పుడు బాగున్నా రేపు పిల్లా పీచు కలిగితే ఈ సంపాదన ఏం చేస్తుంది? ఏదో కొంచెం ఇప్పటినుంచి జాగ్రత్తచేసుకోవడం మంచిదా కాదా? నాకేమీ కష్టం లేదు. అయినా ఈ పనంతా నీభార్యే చేస్తూంది పొయ్యిమీద గిన్నె దించడమే నా పని" నవ్వుతూ కొడుకుని సమర్థించింది అత్తగారు.

అప్పటికి ఆ సంభాషణను ఆపుచేశాడు పాండు. కాని అతని మనసు తృప్తిపడలేదు. "సాధారణంగా ఎవరైనా కొంత విశ్రాంతి కోసం ప్రాకులాడుతారు. కాని శాంత ఇంటా బయటా కూడా కష్టపడడానికి ఎందుకు వెనుదియ్యడం లేదు? తాను రెండుసార్లు చెప్పినప్పటికీ ఎందుకు నిర్లక్ష్యం చేసింది? ఊళ్ళో వాళ్ళంతా తనభార్యగురించి ఏదో అనుకుంటూంటే తనింకా ఎందుకు సహిస్తున్నాడు? శాంత బస్సులో ఎవరితోనో మాట్లాడుతుండగా తను చూసేడు కూడా. అతనిగురించే చాలమంది తనతో చెప్పారు. అయితే ఇంత కాలం తనెందుకు ఊరుకోగలిగేడు. ఎవరో తెలియనివాళ్ళు కావచ్చు స్నేహంతో మాట్లాడడంలో తప్పేముందని? ఆమె మించితే ఇంకా ఇటువంటిమాట లేన్ని విశాలో...

పరిపరివిధాల పోతున్న మధ్యాహ్నం ఆఫీసులో కూర్చుని పనిచేయలేక ఇంటికి తిరిగి వచ్చేశాడు. శాయంకాలం ఐదుగంటలకు శాంత కూడా ఇంటికి వచ్చింది. దుస్తులు మార్చుకుంటూ పడకగదిలో మంచం మీద పడుకుని ఏదో ఆలోచిస్తున్న భర్తను చూసింది. అతనిని పలకరించాలనుకుంది. కాని ఒకవిధమైన భయముకలిగి ఆమె వెను తిరిగింది.

"ఏమండీ ఇంత త్వరగా ఇంటికి వచ్చేసేరు ఏమిటి......" అంటూ ముందుకు వచ్చి అడిగింది. అతనిభావం ఆమెను మరింత కలవర పెట్టింది. ఏమీ అనకుండా భర్త దగ్గర చేరింది కాని అతను ఏమీ మాట్లాడకుండా తిరిగి పడుకున్నాడు. ఆమెకేమీ అర్థం కాలేదు. వంటింట్లో ఉన్న అత్తగారి దగ్గరికే ఏమీ తెలియనట్టు అనిపించింది.

"అత్తయ్యా! ఆయన అలా ఉన్నారేం?"

"ఏమోనమ్మా, మధ్యాహ్నం రెండుగంటలకల్లా ఇంటికివచ్చి పడుకున్నాడు. ఏమి

(52-వ పేజీ చూడండి)

# ★ శశిహృదయం ★

(19-వ పేజీ చూడండి)

మాటా మంతీ లేదు". అత్తగారు తన కేమీ తెలియదని చెప్పింది

"రెండు మూడు రోజులుగా ఆయన తిరిగి తనగా మాట్లాడించడం లేదు. పోని మనస్సు లోని విషయాన్ని చెబితే బాగుండును". "గదిలో నున్న భర్తకు వినిపించేలా అంది శశి

"మనస్సులోని విషయాన్ని ఇదిగో ఇప్పుడు చెబుతున్నాను విను. నువ్వు వెంటనే ఉద్యోగానికి రాజీనామా ఇవ్వాలి అంతే" మంచం మీదున్న పాండు కోపంతో లేచి వచ్చి గట్టిగా చెప్పాడు శశితో.

"అదేమిటండీ.... అంత కోపం ఎందుకూ?

"నువ్వు నన్ను సరే మాట్లాడించనక్కర లేదు నాతో కాపురం చేయాలని ఉంటే వెంటనే ఉద్యోగం మానివెయ్యాలి అంతే" రెండవసారి గర్జించాడు పాండు

ఆ మాటలతో తని కోపమేమనా మాట్లాడకే గ్రహించాడు. కాని అపరాధి కాదు. ఏదో తప్పనిసరి అయితే ఇంత కోపం రాదు. అనుకొని నిమ్మళంగా సమాధానం చెప్పింది శశి.

"ఇలాగే మా కిష్టమైతే ఈ ఉద్యోగం నాకేమీ అభ్యంతరం లేదు. మీ కిష్టం లేనిపని నేనెందుకు చేయాలి? దీని గురించి మీరింత మనస్సు పాడుచేసుకుంటారనుకుంటే ఇంతకుముందే మానివేసి ఉండేదానిని కదా. నచ్చే మాటయినా చెప్పాయలూ ఎందుకు కాదనుకోవాలని చేస్తున్నాను." శశి అత్తగారికి వినిపించేలాగంది భర్తతో

ఆ మర్నాటినుంచి శశి ఆఫీసుకు వెళ్లడం మానేసింది. ఇంటి దగ్గరే ఏదో చదువుకుంటూ కాలక్షేపం చేస్తోంది.

శశి ఉద్యోగం మానివేసినప్పటినుండి పాండు ఓలాగా సమితపడ్డాడు. ఎప్పటిలాగ భార్యతో అనురాగంగానే ఉంటున్నాడు. కాని ఆ తరువాత కథ అడ్డం తిరిగింది.

శశిని ఉద్యోగం మానిపించి పదిహేను రోజులు కాలేదు పాండు పనిచేసే కంపెనీ మూసివేస్తారనే వార్త బయలుదేరింది. నష్టాలు ఎక్కువై నడపడం సాధ్యం కాలేదని మూసివెయ్యడం నిజమయింది. ఇది పిడుగు వంటి వార్తగా పరిణమించింది పాండుకు. ఏమీ తోచలేదు. ఇప్పుడు తను భార్య కూడా నిరుద్యోగులే. తిరిగి తను ఇంటికి వెళ్ళి ఈ ఘోర విపత్తును చెప్పి వాళ్ళను బాధపెట్టడం తప్ప ప్రయోజనం లేదు. రెండు మూడు రోజులుగా ఇంటివైపు తిరిగి చూడలేదు పాండు. అక్కడా ఇక్కడా కాలక్షేపం చేస్తూ ఆఫీసు పనిమీద ఏదో ఊరికి వెళ్ళినట్లు ఉత్తరం ద్వారా ఇంటికి తెలియచేశాడు. కాని శశి ఇదేమీ నమ్మలేకపోయింది. కంపెనీ మూసివేసిన వార్త ఆమెకూ తెలిసింది. భర్త మనస్సును గ్రహించింది. అతను చిన్నబుచ్చుకొని, ఇంటికి రావడానికి ముఖం చెల్లక సంకోచపడుతూ తప్పుకు కనిపించడం లేదని నిర్ధారణ చేసుకుంది. తన భర్తను ఎరిగిన ఇద్దరు ముగ్గురితో ఈ విషయం చెప్పింది. తను అన్వేషణకు బయలుదేరితే అత్తగారు మరీ బెంబేలు పడుతుందని అసలు విషయాన్ని చెప్పకుండా తనూ ఇంట్లోనే వుండిపోయింది శశి

ఇంకొక్క క్షణం దాటితే పాండు దొరకక పోయేవాడే ఏమో! కాని తెలివి తేటలుగా పనికట్టి సముద్రపొడునుండి బయటకు తీసుకొని రాగలిగారు ఒక వ్యక్తి మూసి వేసిన కంపెనీ వేరెవరో కొని మామూలుగా నడుపబోతున్నారనీ తీసి వేసిన వాళ్ళందరినీ మళ్ళీ ఉద్యోగంలో వేసుకుంటారనీ మంచిమాటలచే అసత్యాన్ని అతనిచేత నమ్మించి ఇంటికి తీసుకొని వచ్చారు. ఏ ప్రమాదము లేకుండా ఇంటికి వచ్చిన భర్తను మానిని ఆనందంతో బిగువుగు ఊకి నమస్కరించింది శశి

"అన్నయ్యా ఈయన ఎక్కడ కనిపించేరు?" అంటూ శశి ఆశ్చర్యకరంగా ఆశ్చర్యంగా అడిగింది. అంతవరకు చీకటి తెరలలో తనతో నున్న వ్యక్తిని చూడని పాండు తేరిపార చూశాడు. ఎవరన్నట్లు శశివేపు చూశాడు.

"కాదండీ! ఇతను మా పినతల్లి కొడుకు. ఈ మధ్యనే ఇక్కడకు ట్రాన్స్ఫరయిందట. నేనూ వీరూ ఒకే బస్సులో ఆఫీసుకు వెడుతూ వుండేవాళ్ళము. ఎప్పుడైనా వీలు చూసుకుని ఇంటికి రమ్మని ఎన్నిసార్లు చెప్పినా రాలేనని తప్పించుకుంటున్నాడు. వల్లమాలిన సిగ్గు వీడూనూ..." శశి నవ్వుతూ భర్తతో అంది.

పాండుకు గతరాత్రి తనభార్య బస్సులో కూర్చుని ఎవరితోనో మాట్లాడుతుందని చెప్పిన సహచరులు ఒక్కసారి బుర్రలో తిరిగాయి. భార్య మాట్లాడినది తన సోదరునితోనే అని తెలిసి అంతరి మాటలు విని భార్యను అనుమానించినందుకు పశ్చాత్తాప పడ్డాడు. అయినా తనభార్య మంచిచెడ్డలను గురించి తెలిసికోనలేకపోయినందుకు సిగ్గుపడ్డాడు. భర్త ముఖంలో కనిపించే మార్పులను శశి ఆకళింపు చేసుకుంది.

"జరిగినదానికి చింతించకండి ... నన్ను ఉద్యోగం మానివెయ్యమని చెప్పడంలో తప్పు లేదు. ఒక్కొక్కప్పుడు తెలియకుండానే పరిస్థితులు మారవచ్చు, కష్టాలనూ సుఖాలనూ ఒకేవిధంగా మనం స్వీకరించాలి," శశి భర్తకు ధైర్యం చెప్పింది

"కొంతకాలం మనస్సు కటపరచుకొని జరిగిన విషయాన్ని మరచిపోండి బావగారూ. జరుగవలసిన దానినిగురించి ఆలోచించండి." మురళి పాండుతో అన్నాడు.

"అవును మురళీ వాళ్లో ప్రస్తుతం ధైర్యం వహించింది. శశి వెంట ఉద్యోగానికి రాజీనామా ఇప్పించేను. మా కంపెనీ మూసేశారు. ఇంకేవిధంగా మేము సంసారయాత్ర సాగించాలో అర్థం కావడం లేదు" పాండు ఖిన్నుడై సమాధానం చెప్పేడు.

"అమ్మిట్రా అబ్బాయి ఉద్యోగం పోయిందని సంసారం వదిలిపెట్టి నీదారి నువ్వు చూసుకుంటే మేమంతా ఏమవుతాము? అయినా ఇంకొకకంపెనీలో పని చెయ్యాలి. మీ అనుభవాన్నిబట్టి మళ్ళీ ఏమైనా దరఖాస్తులు పెట్టించు ఏదో ఒకటి దొరకకపోతుందా?" శారదాంబగారు కుమారునికి సలహా ఇచ్చింది.

"చెప్పకేమమ్మా... శశిని ఉద్యోగం కోసం మళ్ళీ ప్రయత్నించమని నేను మళ్ళీ ఏ ముఖం పెట్టుకుని చెప్పనమ్మా. దక్కిన ఉద్యోగం నా మూలంగానే కదా వదిలి వేసుకుంది."

---

## ఎలుక పిల్ల సాహసం

తల్లి ఏంజరిగిందని అడిగింది. పాపం యేంచేస్తుంది? భయపడుతూ భయపడుతూ జరిగిందంతా చెప్పింది. ఎలుక అమ్మ మంచిది కాబట్టి దాన్ని కొట్టకుండా "పోనీలే ఇప్పటికైనా తెలుసుకున్నావు యెందుకు బైటకు వెళ్ళవద్దంటానో. ఇంకెప్పుడూ వెళ్ళకు" అని "మా తాతా! అమ్మ చెప్పిన మాట వినకపోతే యేమౌతుందో?" అన్నది.

"తాతయ్యా! మరే అమ్మ నన్ను తీసుకెళ్ళి ఆడించమంటె అన్నయ్య అమ్మమాట వినకుండా పారిపోయాడు" అని ఫిర్యాదుచేసింది దగ్గర తాతయ్య వీపుమీద గుఱ్ఱం ఊగుతూ. ★

"అది కాదు శశి! మీ ఆఫీసుకెళ్ళి మళ్ళీ నీ ఉద్యోగం నీకివ్వమంటే ఇవ్వరూ...?" అన్నాడు మురళి.

"నీ పిచ్చిగాని మళ్ళీ ఎందుకిస్తారు మురళీ... పైగా వద్దని వదిలేసిన కంపెనీని మళ్ళీ ప్రాధేయపడ్డం లోకువే కూడా. మళ్ళీ నేనేదో ప్రయత్నించేవరకు బాధ పడకండి...... నన్ను మన్నించు శశి" అన్నాడు పాండు.

"మీరంతమాట అనకండి... ఇప్పుడేం ఫరవాలేదు. మీరంత భిన్నులు కావలసిన అవసరం లేదు. నేను ఉద్యోగానికి రాజీనామా ఇవ్వలేదు: సిక్ లీవ్ రెండునెలలు తీసుకున్నాను. అది గ్రాంటయింది. మీకు చెబితే ఏమైనా అంటారేమో అని ఇంతకాలం ఉద్యోగం మానివేసానని మీతో చెప్పినట్లు చేశాను...నన్ను మన్నించరూ."

"నిజంగా నా శశీ! నువ్వు ఉద్యోగానికి రాజీనామా ఇవ్వలేదా? సెలవుమాత్రమే పెట్టావా? ఎంత తెలివైనదానివి శశీ! నీ మాటలు నేను నమ్మకుండా ఉన్నాను..." పాండు పట్టరాని సంతోషంతో అన్నాడు.

"నిజంగా నేనండీ. మీ అభ్యంతరం లేకపోతే రేపు సోమవారంనుండి మళ్లీ ఆఫీసుకు వెళతాను."

'నాకేమీ అభ్యంతరం లేదు శశీ... కాని నేను సోమరిపోతులా ఉద్యోగం పోయి ఇంట్లో కూర్చుని నీచేత ఉద్యోగం చేయిస్తే లోకం ఏమనుకుంటారో?' అనకుండా కొంచెం ఆలోచించలేకపోయాడు మురళి.

"అనుకోకేమిటండీ, వాళ్ళకెలా వీలయితే అలా అనుకుంటుంటారు. మనం ఉద్యోగం లేక బాధపడుతున్నా నవ్వుతారు. ఉద్యోగం చేస్తున్నా నవ్వుతారు. కాబట్టి అందాక శశి గారు మామూలుగా ఉద్యోగం చేస్తూంటే ఈ లోపున మీ రికెక్కడైనా ప్రయత్నించవచ్చు" మురళి ఇచ్చిన సలహాను అంగీకరించేడు పాండు.

ప్రతిదినమూ శశితోపాటు తనూ వెళ్ళి ఆమెను బస్సు ఎక్కించి తిరిగి వచ్చేవాడు పాండు. ఇదివరకు ఎంతో ఆనందంగా ఇద్దరూ కలిసి వాళ్ళ వాళ్ళ ఆఫీసులకు వెళ్ళేవారు. కాని ఇప్పుడు తన భార్యకూడా వెళ్ళి ఆమెను సాగనంపి తాను ఇంటికి రావడం గాని రావడం చాలా కష్టమనిపించింది ముఖం చిన్నబుచ్చుకుని ఇంటికి తిరిగి వచ్చేవాడు. ఆమె సంపాదించడం తను ఇంట్లో కూర్చుని తినడం అతనికి చాలా సిగ్గుగా తోచింది. ఈ విశాల ప్రపంచంలో ఏకాకి పక్షి మాలిన వాడిలా బాధపడేవాడు. కాని గత్యంతరం లేదు.

ప్రతిరోజూ పాండు శశిని బస్సుస్టాండుకు దిగబెట్టడం అక్కడకు వచ్చే వాళ్ళలో చాలమంది గమనిస్తూ వచ్చేరు. ఆ రోజు శశిని మామూలుగా సాగనంపి వెళ్ళేడు పాండు. అతని వాలకం చూస్తే ఎవరికైనా జాలిగొల్పేదిగా ఉంది. భార్య సంపాదిస్తుంటే తను ఇంట్లో కూర్చుంటున్నాడు రాజమ్మ లాగ అనే పేరు వస్తుందేమోనని బాధపడుతున్నాడు. బస్సులో ఎక్కిన ఒకాయన ఇంతకు ప్రతిరోజూ చూస్తూ సమయం కోసం వేచి ఉన్నట్లు 'అమ్మాయీ! నిన్ను రోజూ బస్సు ఎక్కించి వెళుతుంటాడు. అతనెవరమ్మా?" అంటూ స్వతంత్రించి శశిని ప్రశ్నించేడు.

శశిని ఇలా సూటిగా ఎవరూ అడుగలేదు. ఇప్పుడు ఈయన ఎందుకడుగుతున్నాడు. అని కొంచెం కోపమొచ్చింది. "ఆయన నా భర్త" శశి నెమ్మదిగా చెప్పింది.

"అయితే యేమీ ఉద్యోగం చెయ్యడం లేదా?"

"చేసేవారు. కాని ఈ మధ్య కొంతకాలం నుంచి ఆరోగ్యం బాగులేక సెలవు పెట్టారు." తన భర్త ఉద్యోగం లేనివాడని చెప్పడానికి శశి సిగ్గుపడింది.

"అమ్మాయీ నువ్వు నా దగ్గర దాచక్కర లేదు. అతనికి ఉద్యోగం పోయిందని విన్నాను. నన్ను గుర్తుపట్టినట్లు చెప్పడానికి తప్పేముంది" అని ఆ పెద్దమనిషి అనగానే బస్సులో నున్న మిగతా ఉద్యోగస్థులు శశి ప్రక్కన కూర్చున్న మగవాళ్ళు స్త్రీలు హేళనగా నవ్వేరు. తనభర్తను ఇంతమందిలో అవమానింపబడడం శశి సహించలేకపోయింది. "నా భర్తకు ఉద్యోగం ఉందో, లేదో మీకనవసరం. ఉద్యోగం లేకపోతే ఉద్యోగం ఇవ్వగలరా? తిండిలేని వాళ్ళకు తిండి పెట్టగలరా? అని మీచేతకాగు నిజం నిక్కినవ్వులలా ఎగతాళిగా వారిని కించపరచడం, హేళన చేయడం అంతేగా మీరు చేసినది. ఈ సమయంలోనూ నా భర్త ఉద్యోగం పోయిందని మీరన్నారు. తృప్తి పడ్డారా? మనస్సు శాంతించిందా?"

శశి ముందు వెనుకాలాలోచించకుండా కోపంతో రోషంగా ప్రశ్నించింది. పెద్దమనిషి బస్సులోని మిగతా ప్రయాణికులంతా అచేతనులైపోయారు. ఎట్టకేలకు ఆమె ముఖం చూచి ప్రశ్న అడిగిన పెద్దమనిషి మాత్రం కొంచెం తమాయించుకున్నాడు.

"అదికాదమ్మా నా స్వంతం తెలుసుకోవడానికని అడిగేను కాని హేళనకు మాత్రం కాదు. నీ భర్తకూ నీకూ ఇష్టమయితే ఆయనను మా కంపెనీలో చేర్పించే ఏర్పాటు చేస్తాను. రేపు తిరిగి బస్సుస్టాండుకు వచ్చేటప్పుడు నీ భర్తను ఒక దరఖాస్తు వ్రాసి తెమ్మను."

శశి తెల్లబోయింది. ఆయన మాట మనసుకు నాటేసరికి బాధకూడా కలిగింది. తన దురుసుతనానికి తనను అసహ్యించుకుంది. "ఆ వేశంలో ఏవో అన్నానండీ నన్ను క్షమించండి" అని అందామనుకుంది కాని నోట మాట రాలేదు.

ఆఫీసునుండి ఇంటికి వచ్చి చాలా దిగులుగా ఉంది శశి. అసలే బెంగతో నున్న పాండుకు శశి వాలకం మరి ఆవేదన కలిగించింది. విషయమేమిటో తెలుసుకుందామని ఆమె దగ్గరకు వెళ్ళేడు.

"ఏం శశీ? యేదో దిగులుపడుతున్నట్లున్నావు ఈ రోజు?" అన్నాడు తను మరీ దిగులుగా.

"అబ్బే ఏమీ లేదండీ! ఈ రోజు నేను పశువులా ప్రవర్తించేను. మీ ఉద్యోగం పోయిందిటకదా అని ఒక పెద్దమనిషి నన్ను బస్సులో అడిగితే నాకు నలుగురిలోనూ సిగ్గై, ఆయనమీద ఆగ్రహపడ్డాను. పాపం ఆయన ఎంతో సానుభూతితో నన్ను బుజ్జగించినట్లు మాట్లాడుతూ మీకు ఆయన పనిచేసే కంపెనీలో ఉద్యోగం వేయిస్తానని రేపు మీ చేత దరఖాస్తు వ్రాయించి తీసుకొని రమ్మని చెప్పేరు. మంచి చెడ్డా విచారించకుండా నేను మాట్లాడేసే అసభ్యంగా జరిగిన ఈ సంఘటన తల్చుకుని పశ్చాత్తాపపడుతున్నాను అంతే" శశి పాండు చేతిని తన రెండు చేతులలోకి తీసుకొని అంది.

'ఓస్ ఇంతేగదా, రేపు దరఖాస్తు తీసికొని వెళ్ళి నిబడులు ఆయనను నేను క్షమాపణ అడుగుతాను! ఉద్యోగం వేయిస్తానన్నారు కదా. నువ్వంత గట్టిగా అనకపోతే ఆయనకి సానుభూతి కలిగేది కాదేమో" అన్నాడు పాండు నవ్వుతూ.

"అవును అది నిజమేలెండి!" శశి హాయిగా తనపనిలో నిమగ్నురాలైంది.

ఆ రోజు ఉదయం పాండు, శశి డ్రెస్ చేసుకొని ఆఫీసులకు బయలుదేరేరు. తల్లి వీధి గుమ్మంలో నిలబడి చిలకా గోరింకల్లా వెళ్ళే కొడుకునూ, కోడలినీ చూసి మురిసిపోయింది. "శశి పాండులు ఉత్సాహంగా టాటా...లు" చెప్పేరు. ★

## 'ఆలస్యంనామృతం'

ఓ ప్రసిద్ధ వైద్యుడు క్యూలో రోగులందర్నీ పరీక్షించుకుంటూ చిట్టచివరకి ఓ ముసలాయన దగ్గరకివచ్చి, "క్షమించాలి వరస ప్రకారం అందర్నీ చూసి పంపేసరికి వేళ అయింది" అన్నాడు.

"ఆలస్యం అయితే నాకేం కోపంలేదు డాక్టర్. కాని ఈ వ్యాధి మొదట్లోనే చికిత్సచేస్తే బాగుండేది. వచ్చి చిరకాలమైంది. వ్యాధి ముదిరింది" అంటూ చప్పరించాడు అరోగి!